# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :25 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 13-03-2024 | పేజీలు:4 వెల: 2.00


## మైసూరు రాజ వంశీకునికి బీజేపీ టికెట్?

బెంగళూరు: కర్ణాటకలోని కొడగు–మైసూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి మైసూరు రాజ వంశీకుడిని పోటీ చేయాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ఈ వంశానికి చెందిన యదువీర్ కృష్ణదత్త చామరాజ వడియార్‌తో బీజేపీ నేతలు చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే ఆయన పోటీ చేయడంపై రాజమాత ప్రమోద దేవి వడియార్ తుది నిర్ణయం తీసుకుంటారని తెలుస్తుంది. ఈ నియోజకవర్గం సీఎం సిద్దరామయ్య ఇలాకాగా, ఎవరినీ శత్రువులుగా మార్చుకోకుండా జాగ్రత్త వహించాలని ఈ రాజ కుటుంబం కోరుకుంటున్నట్లు కొందరు బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ నియోజకవర్గ ప్రస్తుత ఎంపీ, బీజేపీ నేత ప్రతాప్ సింహను ఆ పార్టీ పెద్దలు పక్కనపెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. పార్లమెంటు భద్రత ఉల్లంఘన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తికి విజిటర్స్ పాస్‌ను ప్రతాప్ ఇచ్చిన విషయం బయటపడటమే దీనికి కారణమని చెప్తున్నారు.

## పోటీ నుంచి తప్పుకుంటున్న కాంగ్రెస్ వెటరన్స్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ (కాంగ్రెస్) సీనియర్లు ఒక్కొక్కరిగా ప్రత్యక్ష ఎన్నికలకు దూరమవుతున్నారు. ఇప్పటికే పార్టీ అధినేత మల్లికార్జునఖర్గే లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. ఆయన దారిలోనే మాజీ ముఖ్యమంత్రులు, పార్టీ సీనియర్‌లు దిగ్విజయ్ సింగ్, అశోక్ గెహ్లాట్, హరీశ్ రావత్, కమల్‌నాథ్, రాజస్థాన్ మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ కూడా పయనిస్తున్నారు. సోమవారం జరిగిన పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ రెండో మీటింగ్‌లో 62 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులపై చర్చజరిగినట్లు తెలుస్తున్నది. ఇందులో గుజరాత్‌లో 14 సీట్లు, రాజస్థాన్ 13, మధ్యప్రదేశ్ 16, అస్సాం 14, ఉత్తరాఖండ్‌లో 5 స్థానాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలను తీసుకోనట్లు సమాచారం. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ స్థానంలో తన కుమారుడు వైభవ్ గెహ్లాట్‌ను జాలోర్ స్థానం నుంచి పోటీకి సీఈసీ ఓకే చెప్పినట్లు తెలుస్తున్నది. అదేవిధంగా గెహ్లాట్ సొంత సీటైన జోధ్‌పూర్‌పై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని పార్టీలు వెల్లడించాయి. ఇక మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ కుమారుడు, ఛింద్వారా ఎంపీ నకుల్ నాథ్ తిరిగి అదే స్థానం నుంచి పోటీచేయనున్నారు. కాగా, అనారోగ్య కారణాలతో ఉత్తరాఖండ్ సీఎం హరీశ్ రావత్ లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉంటానని ఇప్పటికే ప్రకటించారు. బదులుగా తనకు కుమారుడు వీరేందర్ రావత్‌కు హరిద్వార్ టికెట్ కేటాయించాలని పార్టీ అధిష్ఠానాన్ని నిర్ణయించారు. రాజస్థాన్ మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ కూడా సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి విముఖంగా ఉన్నారు. రాష్ట్రంలోని నాలుగు స్థానాల్లో పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అదేవిధంగా తాను ఇన్‌చార్జిగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో విస్తృతంగా అందించడానికి అవకాశం ఉందని ఆయన ఇప్పటికే తెలిపారు.

## ఎన్నికల కోసమే సీఏఏ అమలు : కాషాయ పార్టీపై సేన, ఎస్పీ ఫైర్

న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికలకు ముందు కకేంద్ర ప్రభుత్వం సీఏ నోటిఫికేషన్ జారీ చేయడంపై శివసేన (యూబీటీ) ప్రతినిధి ఆనంద్ దూబే విస్మయం వ్యక్తం చేశారు. పదేండ్ల కిందట ప్రవేశపెట్టిన సీఏఏను ఎన్నికల షెడ్యూల్ విడుదలకు నాలుగు రోజుల ముందు అమలు కోసం పూనుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నోటిఫికేషన్‌తో ఏం ఆశిస్తున్నారు..సీఏఏను అనూహ్యంగా అమలు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఆశించారని, ఎన్నికల కోసమే ఇదంతా చేస్తున్నారని బీజేపీని ఉద్దేశించి దూబే విమర్శలు గుప్పించారు. ఎన్నికల తావరణాన్ని ప్రభావితం కోసం వాయపడి నెలఏ అమలు ద్వారా దేశంలో అరాచక పరిస్థితులు నెలకొనేలా బీజేపీ వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఎన్నికలలో గెలుపు కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంద'ని అన్నారు. ధరల పెరుగుదల, దేశంలో నిరుద్యోగం వంటి ప్రదాన అంశాలపై బీజేపీ నోరు మెద పదని, వారు ఇచ్చిన హామీల అమలుపై ఆసక్తి చూపరని దూబే మండిపడ్డారు. రామ రాజ్యం అంటే ఏంటో బీజేపీకి తెలుసా అని ప్రశ్నించారు. రాముడు తానిచ్చిన మాట కోసం అరణ్యవాసం చేశార'ని, కానీ బీజేపీ పాలకులు పార్టీలను చీల్చి ప్రత్యర్దులను జైళ్లలో పెడుతున్నార'ని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో



గెలుపు కోసం సీఏఏను తెరపైకి తెచ్చారని, కానీ ప్రజలకు అన్నీ తెలుసునని అన్నారు. ఇక సీఏఏ నోటిఫికేషన్‌పై ఎస్పీ నేత ఎస్టీ హసన్ ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవ అంశాల నుంచి ప్రజల్ని పక్కదారి పట్టించేందుకే కేంద్రం సీఏను తెరపైకి తీసుకువచ్చిందని దుయ్యబట్టారు.

## బిఆర్ఎస్ పార్టీకి గడ్డు కాలం..

వరంగల్,మార్చి12: మేమెవ్వరినీ కాంగ్రెస్‌లో చేర్చుకోం అని బయటకు చెబుతున్నా.. లోపాయకారిగా జరగాల్సిన పనులు జరుగుతున్నాయి. వరంగల్ కార్పొరేషన్ మెల్లగా కదులుతోంది. ఇప్పటికే మేయర్ గుండుసుధారాణి కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. కార్పొరేటర్లు కూడా అదేదారిలో ఉన్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ నేతలు కూడా మెల్లగా అధికార కాంగ్రెస్‌లోకి క్యూకట్టేస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్న నేతలు మెల్లగా జంప్ చేసేందుకు సిద్దంగా ఉన్నారు. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కారు పార్టీ ఖాళీ అవుతోంది. జిల్లాలో కీలక నేతలంతా ఒక్కొక్కరుగా గులాబీ గూటిన వదిలేస్తున్నారు. ఇప్పటికే గ్రేటర్ వరంగల్ పరిధిలోని కార్పొరేటర్లు చాలామంది కాంగ్రెస్‌లో చేరారు. మేయర్ కూడా అదేదారిలో ఉన్నారు. ఇదిలా ఉంటే ఇన్నిరోజులు పార్టీలో తగిన గుర్తింపు లేదంటూ.. సీనియర్ నాయకులు కూడా కారు దిగిపోతున్నారు. కీలక నేతలు పార్టీ వీడటంతో గ్రామ స్థాయిలో కూడా వారి అనుచరులు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. గత ఎన్నికల్లో కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు మాత్రమే గెలుపొవదారు. ఎవరైనా ఇతర పార్టీల్లోకి వెళ్తున్నట్టు సమాచారం అందగానే వెంటనే నియోజకవర్గాల్లోని కొందరు లీడర్లు హైకమాండ్ ఆదేశాలతో రంగంలోకి దింపి, బుజ్జగించే పనిలో పెడుతున్నారు. పార్టీని వీడొద్దంటూ ఏదోరకంగా నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 స్థానాల్లో 10 సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. బీఆర్ఎస్ కేవలం రెండు స్థానాలకు పరిమితమైంది. అధికారం కోల్పోవడంతో ఆ పార్టీలో తమకు గుర్తింపు లేదని భావిస్తున నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు క్యూ కడుతున్నారు. తొలుత మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆ తరువాత వెంటనే కాంగ్రెస్ లో చేరేందుకు ప్రయత్నాలు చేశారు. అలాగే వరంగల్ మేయర్ గుండు సుధారాణి కూడా హస్తం పార్టీలో చేరేందుకు సిద్ధమైనా అనివార్య కారణాల ఇంతవరకు వారిద్దరూ పార్టీలో చేరలేదు. ఇదిలాఉంటే తాజాగా ఉమ్మడి వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్? రావు, ఆయన సతీమణి ఐనవోలు ఎంపీపీ మధుమతితో కలిసి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరితో పాటు గ్రేటర్ వరంగల్‌కు చెందిన కొంతమంది కార్పొరేటర్లు, ఉమ్మడి జిల్లాలోని మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు,




కొందరు ఎంపీపీలు, జడ్పీటీసీలు ఇప్పటికే కాంగ్రెస్ లో చేరగా.. మరికొంతమంది అదేబాటలో ఉన్నారు. బీఆర్?ఎస్ నుంచి వరంగల్ ఎంపీ టికెట్ ఆశించిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్.. ఆ పార్టీపై క్షేత్రస్థాయిలో వ్యతిరేకత ఎక్కువగా ఉండటంతో బీజేపీ నుంచి టికెట్ ప్రయత్నాలు చేశారు. రెండ్రోజుల కిందట మాజీ ఎంపీ సీతారాం నాయక్ కూడా బీజేపీలో చేరారు. ఇక యువ నాయకుడు, దివంగత మాజీ మంత్రి దాస్యం ప్రణయ్ భాస్కర్ తనయుడు, 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్.. తన బాబాయ్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ తీరుపై అసంతృప్తితో పార్టీని వీడారు. బీజేపీలో చేరి పార్టీ నేతలకు షాక్ ఇచ్చారు. నియోజకవర్గానికి చెందిన యువ నేత కావడం, అందులోనూ దాస్యం ఫ్యామిలీకి చెందిన వ్యక్తి కావడంతో అభినవ్ బీజేపీలో చేరడం హాట్ టాపిక్ గా మారింది. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలోనూ క్యాడర్ చేజారుతుండటంతో బిఆర్ఎస్ హైకమాండ్ బుజ్జగింపులు చేస్తోంది. కీలక నేతలెవరైనా పార్టీ మారేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన విషయం తెలియగానే నియోజకవర్గం లోని ముఖ్య నేతలను బుజ్జగింపులకు పంపుతున్నారు. తాజాగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ ప్రధాని మోదీ సమక్షంలో బీజేపీలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోగా.. వెంటనే స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను రంగంలోకి దించారు. అరూరిని పార్టీ మారకుండా బుజ్జగించే ప్రయత్నం చేశారు. దీంతో తాత్కాలికంగా ఇది వాయిదా పడింది. దీంతోనే తాను పార్టీ మారడం లేదంటూ అరూరి వీడియో రిలీజ్ చేసారు.

## త్వరలో కోమరవెల్లి కొత్త స్టేషన్ కు శ్రీకారం..



హైదరాబాద్,త్వరలో కోమరవెల్లి కొత్త స్టేషన్ కు శ్రీకారం చుడుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ లో సికింద్రాబాద్ నుంచి విశాఖ పట్నం కు వందే భారత్ రైలును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రైల్వే అభివృద్ధి కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు మూడు వందే భారత్ రైళ్లను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. 9 ఏళ్ల పాలనలో దేశంలో వేల కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. గడిచిన పదేళ్ల పాటు రైల్వే వ్యవస్థ ప్రగతి పథంలో ముందుకు వెళ్లాయన్నారు. జాతీయ బడ్జెట్ లో కేంద్రం రైల్వేకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లు మెరుగైన సేవలు అందిస్తున్నాయన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇప్పటివరకు 20 శాతం పనులు పూర్తి అయ్యాయన్నారు. 85 వేల కోట్ల రైల్వే అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి ప్రారంభిస్తారన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ 90 శాతం పూర్తి అయిందని, త్వరలోనే టెర్మినల్ ను అందుబాటులోకి వస్తుందన్నారు. తెలంగాణ లో ఖాజీపేట్ రైల్ కోచ్ ప్రారంభం%ౌా%. చర్లపల్లి లో కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు రూ 750 కోట్ల పనులతో పున: నిర్మాణ పనులు జరుగుతుందని తెలిపారు. అదే విధానంగా నాంపల్లి లో త్వరలో రూ 350 కోట్ల నిధులతో కొత్త రైల్వే స్టేషన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. దేశ వ్యాప్తంగా రూ 85 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నాయని అన్నారు.

## తమ ప్రతి అడుగులోనూ అభివృద్దే

విజయవాడ: ప్రతి అడుగులోనూ అభివృద్ధి అంటే ఇదీ అంటూ ప్రతి ఇంటికీ మంచి చేస్తూ అడుగులు వేయిస్తున్నామని ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్నారు. గతానికి ఇప్పటికీ తేడా గమనించమని కోరారు. విజయవాడ కనకదుర్గ వారధి వద్ద ఇరిగేషన్ రిటైనింగ్ వాల్, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు నేడు సీఎం ప్రారంభోత్సవం చేశారు. అలాగే విజయవాడ కార్పొరేషన్ పరిధిలో పేదలకు ఇచ్చిన పట్టాలకు శాశ్వత హక్కులు కల్పించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ. 12.3 కోట్లతో రివర్ ఫ్రంట్ పార్క్ అభివృద్ధి చేశామని చెప్పారు.. విజయవాడలో ఇప్పటికే రూ. 400 కోట్లతో అంబేద్కర్ పార్క్‌ను ప్రారంభించామని ఆయన తెలిపారు.

### అభివృద్ధి మంత్రం మాది

ఏపీకి ఏమీ చేయని ప్రతి పక్షాలు తామే అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నాయని మండిపడ్డారు. రెండు కరకట్ట గోడలు 5 వందల కోట్లతో కట్టామని, ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడు నాలుగు మాటలు చెప్పడమే కానీ%ౌా%దానిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదన్నారు. అది కేవలం మీ బిడ్డ ప్రభుత్వంలోనే జరిగిందని, రివర్ ఫ్రంట్ పార్క్ ఏర్పాటు చేసామన్నారు.

### 31వేల మందికి పైగా హక్కు పట్టాలు

విజయవాడ లో వివిధ కాలనీల్లో 31 వేల 866 కు పైగా పట్టాలను



క్రమబద్ధీకరిస్తూ సంపూర్ణ హక్కులు ఆ కుటుంబాలకు ఈ రోజు పట్టాలు ఇచ్చామన్నారు. 239 కోట్లతో సివరేజి ట్రీట్మెంట్ ప్లాంట్ ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసామన్నారు. అభివృద్ధిని ప్రతి అడుగులో చూపిస్తున్నామని చెప్పారు. ఏమి చేయని విపక్షాల వారు అభివృది అభివృద్ధి అంటారని ఆయన వ్యాఖ్యానించారు. వాలంటరీ వ్యవస్థ తో మంచి చేసే కార్యక్రమం కేవలం 58 నెలలుగా జరుగుతోందని అన్నారు, పార్క్ లకు కృష్ణమ్మ జలవిహార్ పేరు పెడుతున్నామని ఆయన తెలిపారు.

## విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే సీఏఏ రద్దు : శశి థరూర్



న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం సీఏఏ నోటిఫికేషన్ జారీ చేయడంపై విపరీతంగా భగ్గుమన్నది. సీఏఏ అమలును స'వాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించాల'ని విపక్షాలు యోచిస్తున్నాయి. ఎన్నికలకు ముందు సీఏఏ నోటిఫికేషన్ జారీపై కాంగ్రెస్, టీటీసీ, శివసేన (యూబీటీ), ఎస్పీ సహా పలు విపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. కేంద్రం చార్య రాజ్యాంగ విరుద్ధమ'ని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే సీఏఏను రద్దు చేస్తామని ప్రకటించారు. సీఏఏ చట్టంలో లోటుపాట్లను ప్రస్తావించిన శశి థరూర్ సీఏఏ నైతికంగా, రాజ్యాంగ పరంగా సరైంది కాదని స్పష్టం చేశారు. విభజన ప్రాతిపదికపై ఓ దేశం మతమే తమ దేశ ప్రాతిపదిక అని చెబుతుండగా, మహాత్మ, నెహ్రూ, మౌలానా అజాద్, డాక్టర్ అంబేద్కర్ మన జాతీయతకు మతం ప్రాతిపదిక కాదని చెప్పారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం కోసం తమ పోరాటం అందరి కోసమని, మనం తయారుచేసుకున్న రాజ్యాంగం, దేశం ప్రతి ఒక్కరి కోసమని శశి థరూర్ ప్రసిద్ధం. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం సీఏ నోటిఫికేషన్ జారీ చేయడంపై శివసేన (యూబీటీ) ప్రతినిధి ఆనంద్ దూబే విస్మయం వ్యక్తం చేశారు. పదేండ్ల కిందట ప్రవేశపెట్టిన సీఏఏను ఎన్నికల షెడ్యూల్ విడుదలకు నాలుగు రోజుల ముందు అమలు కోసం పూనుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నోటిఫికేషన్‌తో ఏం ఆశిస్తున్నారు..సీఏఏను అనూహ్యంగా అమలు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఆశించారని, ఎన్నికల కోసమే చేస్తున్నారని బీజేపీని ఉద్దేశించి దూబే విమర్శలు గుప్పించారు. ఎన్నికల తావరణాన్ని ప్రభావితం కోసం వాయపడి నెలఏ అమలు ద్వారా దేశంలో అరాచక పరిస్థితులు నెలకొనేలా బీజేపీ వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఎన్నికలలో గెలుపు కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంద'ని అన్నారు. ధరల పెరుగుదల, దేశంలో నిరుద్యోగం వంటి ప్రదాన అంశాలపై బీజేపీ నోరు మెదపదని, వారు ఇచ్చిన హామీల అమలుపై ఆసక్తి చూపరని దూబే మండిపడ్డారు. రామ రాజ్యం అంటే ఏంటో బీజేపీకి తెలుసా అని ప్రశ్నించారు. రాముడు తానిచ్చిన మాట కోసం అరణ్యవాసం చేశార'ని, కానీ బీజేపీ పాలకులు పార్టీలను చీల్చి ప్రత్యర్దులను జైళ్లలో పెడుతున్నార'ని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం సీఏఏను తెరపైకి తెచ్చారని, కానీ ప్రజలకు అన్నీ తెలుసునని అన్నారు. ఇక సీఏఏ నోటిఫికేషన్‌పై ఎస్పీ నేత ఎస్టీ హసన్ ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవ అంశాల నుంచి ప్రజల్ని పక్కదారి పట్టించేందుకే కేంద్రం సీఏను తెరపైకి తీసుకువచ్చిందని దుయ్యబట్టారు.

## సీఏఏపై సుప్రీంని ఆశ్రయించిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్



న్యూఢిల్లీ : పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ)అమలుకు నిబంధనలను కేంద్ర హోంమంత్రిత్వశాఖ సోమవారం నోటిఫై చేసింది. కేంద్రం మరోసారి సిఏ అమలుకు పూనుకోవడంపై కేరళ, తమిళనాడు వంటి రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించాయి. తాజాగా సిఏఏ అమలును సవాల్ చేస్తూ కేరళలోని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐఎంఎల్) పార్టీ మంగళవారం సుప్రీంని ఆశ్రయించింది. సిఏఏ అమలు రాజ్యాంగ విరుద్ధమని, కేంద్ర ప్రభుత్వం ముస్లింలపట్ల వివక్ష చూపుతుందని ఐయుఎంఎల్ పిటిషన్‌లో ఉంది. ఈ చట్టాన్ని నిలిపివేయాలని పిటిషన్‌లో కోరింది. కాగా, 2014 డిసెంబర్ 31 లేదా అంతకు ముందు భారతదేశంలోకి ప్రవేశించినవారికి సిఏఇ ప్రకారం పౌరసత్వం పొందే అవకాశం కల్పిస్తూ 2019లో పార్లమెంటులో ఈ చట్టాన్ని ప్రతిపక్షాల ఆమోదం లేకుండానే ఎన్‌డిఏ ఆమోదింపజేసుకుంది. 2019లో ఆమోదించబడిన పౌరసత్వ సవరణ చట్టం వల్ల బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ భారత్‌కి వచ్చిన ముస్లిమేతర వలసదారులకు భారత పౌరసత్వం పొందే అవకాశం ఉంది. 2019 డిసెంబర్ 11 తర్వాత ఐయుఎంఎల్ పార్టీ సిఏను సవాల్ చేస్తూ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. పౌరసత్వం అర్హులైన వారి జాబితాల్లో ముస్లింలను చేర్చకపోవడం రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం ఇది సమానత్వ హక్కును ఉల్లంఘిస్తున్నదని ఐయుఎంఎల పిటిషన్‌లో ఉంది. అయితే CIE అమలుకు సంబంధించిన నిబంధనలను నోటిఫై చేయనుందున చట్టం అమలులోకి రాదని కేంద్రం సుప్రీంకోర్టుకు అనుమతినిచ్చింది. ఇక సోమవారం కేంద్రం సిఏ అమలుకు నిబంధనలను నోటిఫై చేయడంతో ఐయుఎల్ పార్టీ మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేసింది. రాజ్యాంగం చెల్లుబాటుకు వ్యతిరేకంగా పెండింగ్‌లో ఉన్న 250 పిటిషన్‌లపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చేవరకు సీఏఏ నిబంధనలను అమలు చేయడాన్ని నిలిపివేయాలని పిటిషన్‌లో ఉంది. రాజ్యాంగ పీఠిక భారతదేశం లౌకిక దేశమని సూచిస్తుంది.

## సంపాదకీయం

బుధవారం 13-03-2024

# అధికారమే అన్ని పార్టీల లక్ష్యం !

దేశంలో రాజకీయాల తీరు మారుతోంది. అధికారమే లక్ష్యంగా ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. రాజకీయ నాయకులు కూడా తమకు ఎక్కడ అనుకూలమో అక్కడ చేరుతున్నారు. అధికారమే పరమావధిగా నేతలు పావులు కదుపుతున్నారు. తెలంగ్యాణలె ఎన్నికైన ప్రజాత్రినిధులంతా అధకార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఓటమి చెందిన లేకుంటా ఇంతకాలం రాజకీయంగా అవకాశం కోల్పోయిన వారంతా బిజెపిలో చేరుతు న్నారు. ఎపిలో బిజెపితో పొత్తుకోసం వెంటపర్లాడిన టిడిపి-జనసేన కూటమి ఎట్టకేలకు ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామ్యం అయ్యింది. మొత్తంగా రాజీయ నాయకులు గెలుపు ఎలా అన్న సూత్రం ఆధారంగా తమ రాజకీయాలను నెరపుతున్నారు. అయితే ప్రజలు సచ్ఛీల రాజకీయాలను కోరుకుంటున్నారు. బతకాడానికి అవకాశాలు కలిగేలా పాలన చేసే నేతలు రావాలని ఆశిస్తున్నారు. ప్రజలకు కావాల్సింది సమస్యలను పరిష్కరించడం.. శాంతిభద్రతలను పరిరక్షించడం..అవినీతికి దూరంగా ఉండడం ముఖ్యం. ప్రజలు విజ్ఞులు. రాజకీయ నేతలను మించి ఆలోచన చేయగలరు. రాజకీయ నేతలు అదేపనిగా తాయిలాలు ఎందుకు ఇస్తున్నారో తెలుసుకోగలరు. చిత్తశుద్ధితో పనిచేస్తున్నారా లేదా తెలుసుకోగలరు. అందుకే ఎప్పుడైనా ఫలితాలు ప్రజల విజ్ఞతకు దర్పణంగా చూడాలి. వారు విచక్షణతో వేసిన ఓటుగా భావించాలి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా అన్నాహజారే స్ఫూర్తితో అవినీతికి వ్యతిరేకంగానే రాజకీయాల్లోకి వచ్చారు. ఢిల్లీలో కొత్తగా ప్రయోగాలు చేయడానికి ఏమీ లేకున్నా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దాని ప్రభావం పంజాబ్‌పై పడింది. సాగుచట్టాలపై మొండి వైఖరి కారణంగా పంజాబ్‌లో బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందనే చెప్పాలి. అయితే పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ఆదాయాన్ని పాలకులు సంక్షేమం పేరిట అప్పనంగా నగదుబదిలీలు, ఉచిత పంపిణీ పథకాలతో ప్రజలను ఓట్ల యంత్రాలుగా మారుస్తున్నారు. ఈ విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీ ముందంజలో ఉంది. తాత్కాలికంగా ఇది మంచి ఫలితమే ఇచ్చినా అభివృద్ధికి నిరోధకంగా తయారవుతుందని గుర్తించాలి. ఇకపోతే యూపిలో యోగి ఆదిత్యనాథ్ రాకుముందు ఉన్న యూపికి..నేటి యూపికి భారీ తేడాను గమనించవచ్చు. ఎస్పీ కాలంలో అక్కడ గూండారాజ్యం కొనసాగింది. ములాయం సిఎంగా ఉన్నప్పుడు, అఖిలేశ్ యాదవ్ సిఎం అయిన తరవాత కూడా ఇదే కొనసాగింది. గుండాలు తమ ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాన్ని ఏలారు. యూపిలో పాలనపై దృష్టి పెట్టిన యోగి గూండాలను నిర్దాక్షిణ్యంగా అణచివేశారు. అక్రమార్కులకు సింహస్వప్నంగా నిలిచారు. శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు నిర్భయంగా తమ పనులు చేసుకునే విధంగా పాలనను తీర్చి దిద్దారు. రేపులు, దందాలు చేసే వారిని అణచివేశారు. ఈ క్రమంలోనే ప్రజలు మరోమారు యోగికి పట్టం కట్టారని తెలుసుకోవాలి. ప్రజల పాలనను మరచి ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ లాంటి వారిపై ఆధారపడి గెలుపు ఎలా అనే సూత్రాన్ని పాటించాలనుకునే వారికి ప్రజలు ఎప్పటికప్పుడు బుద్ధ ఇచెబుతూనే ఉన్నారు. నిజానికి ప్రజలకు కావాల్సింది ఇది కాదు. వారికి ప్రశాంత జీవనం, బతకడానికి అవకాశాలు కావాలి. ప్రజలను ప్రేమతో,పనులతో గెలవాల్సిన పాలకులు ఎదుటి వారిని శతృవులుగా చూస్తున్నారు. సవాళ్లు విసురుతున్నారు. అభివృద్ధి, పాలన తదితర అంశాలనే ప్రధానంగా దృష్టి సారిస్తే ప్రలజు తప్పకుండా ఆదరిస్తారు. అయినా కాంగ్రెస్ తన రాజకీయాల తీరును మార్చుకోవడం లేదు,. అధికార బిజెపి తప్పులను ఎత్తిచూపి తాము ఎలా ముందుకు పోవాలనుకుంటున్నామో..ప్రత్యామ్నాయం ఎందుకో చెప్పడం లేదు. కొడుకు, కూతురు మాత్రమే కాంగ్రెస్ అన్న విధానంలో ఉన్న సోనియా తీరు ప్రజలకు రుచించలేదు. అందుకే వారు ఎక్కడ ప్రచారం చేసినా కాంగ్రెస్ ఓటమి పొందుతోంది. ఇండియా కూటమి కూడా బలంగా అడుగులు వేయడం లేదు. బెంగాల్లో తృణమూల్ ఒంటరి పోరాటం చేస్తామని ప్రకటించింది. ఇది కాంగ్రెస్‌పై నమ్మకం లేకనే అని తెలుసుకోవాలి.ప్రతిఎన్నికల్లో గెలుపోటములు సమజమే అయినా గెలిచిన వారి ప్రత్యేకతను మాత్రమే చర్చించాలి. ఇదే క్రమంలో జాతీయ కాంగ్రెస్ తిరుగులేని పతనాన్ని లిఖించు కుంది. తాజా ఎన్నికల ఫలితాలతో దేశంలోనే కాంగ్రెస్ ఒక అప్రధాన రాజకీయ శక్తిగా మిగిలిపోయింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు చేస్తున్న ప్రయత్నా లు ఫలించడంలేదు. ఇండియా కూటమి పెట్టినా పెద్దగా ముందుకు కదలడం లేదు. ఇందుకు కారణాలను వారే విమర్శ చేసుకోవాలి. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ పునరుజ్జీవానికి ఎంతగా ప్రయత్నం చేసినా ప్రజలను ఆకట్టుకోలేక పోయారు. అంటే ప్రజలు నమ్మగలిగేలా వారి ప్రయత్నాలు లేవనే చెప్పాలి. పదేళ్ల యూపిఎ పాలనలో మన్మోహన్‌ను కీలుబొమ్మ ప్రధానిగా పెట్టుకున్న సోనియా,రాహుల్‌లు అవినీతిలో మునిగి తేలారు. గత పదేళ్ల యూపిఎ పాలనతో పోలిస్తే మోడీ పదేళ్ల పాలన వెయ్యి రెట్లు మెరుగన్న భావనలో ప్రజలు ఉన్నారు. గతంలో తమ పాలనలో ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో కాంగ్రెస్ విఫలమయింది. తత్ఫలితంగానే అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకోలేకపోయింది. అందుకే ప్రస్తుత నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ జాతీయ రాజకీయాలలో ప్రధాన శక్తి కావడం అసంభవమనే చెప్పాలి. ప్రజలతో మమేకం కావడం ద్వారా వారి మనసులను గెలుచునే రాజకీయాలు చేయాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. ప్రజలను నమ్మించేలా కార్యక్రమాలు ఉండాలి. కార్యాచరణ ఉండాలి. అప్పుడే విజయానికి చేరువ అవుతారు.

# భారత్ లో ఎన్నికల వ్యవస్థ ఎలా ఉంటుంది?

న్యూఢిల్లీ,భారత ఎన్నికల వ్యవస్థ: భారత దేశంలో న్యాయ'వ్యవస్థ'కు స'మాన'మైన స్వయం ప్రతిపత్తి కలిగిన 'భార'త ఎన్నిల సంఘం' దేశంలో ఎన్నికలను నిర్వహిస్తుంది. దేశంలోని పౌరులు తమ ఓటు హక్కును ఉపయోగించుని ప్రభుత్వన్ని నడిపించే ప్రజా నాయకులను ఎన్నుకుంటారు. భారత సాధారణ ఎన్నికల వ్యవస్థ : భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. అంటే ఇక్కడ పాలకులు ప్రజలచేత ఎన్నుకోబడతారు. భారత రాజ్యాంగ నిబంధనల ప్రకరణ ఎన్నిక నిర్వహింపబడే వ్యవస్థ ఉంటుంది. దీనిని 'భారత ఎన్నిక'ల సంఘం' అంటారు. ఇది న్యాయవ్యవస్థతో సమానంగా స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ. ఎన్నిక నిర్వహింపబడే ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉంటుంది. ఎన్నికలు అనేది ఓటర్లు తమ ప్రతినిధులను క్రమం తప్పకుండా ఎన్నుకునే వ్యవస్థ. ఎన్నికలు వివిధ ప్రభుత్వ స్థానాలకు ప్రతినిధులను ఎన్నుకోవడానికి బ్యాలెట్లను ఉపయోగించే మార్గం. ప్రజాస్వామ్యానికి ప్రధాన అంశం ఎన్నికలే. ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు ఎన్నికలు నిర్వహించాలి.

భారతదేశంలో ఎన్నికల వ్యవస్థ ఎలా ఉంది?

భారతదేశం ప్రతి ఐదు సంవత్సరాలకు లోక్‌సభ, విధానసభ (అసెంబ్లీ)కి ఎన్నికలను ఎన్నుకునే సంఘం నిర్వహిస్తుంది. ఎన్నికైన అన్ని శాసనసభ్యుల పదవీకాలం ఐదేళ్లలో ముగుస్తుంది. ఒకే రోజు లేదా కొన్ని రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లో ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. దీనిని సార్వత్రిక ఎన్నికలుగా గుర్తించారు. సభ్యుల మరణం లేదా రాజీనామా కారణంగా ఏర్పడిన ఖాళీని పూరించడానికి కొన్నిసార్లు ఒకే నియోజకవర్గ ఎన్నికలను నిర్వర్తిస్తారు. వీటిని ఉప ఎన్నికలు అంటారు.

భారత దేశంలో ఎన్నికల రకాలు:

లోక్ సభ:

పార్లమెంటరీ సార్వత్రిక ఎన్నికలు (లోక్ సభ ఎన్నికలు). లోక్ సభ ను హౌస్ ఆఫ్ ది పీపుల్ అంటారు. భారత పార్లమెంటు సభ్యులు. వీరిని భారత ప్రజలు తమ ఓటుతో వీరిని ఎన్నుకుంటారు. దేశంలోని వయోజన పౌరులందరూ వారి నిర్దిష్ట స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల జాబితా నుండి ఎన్నుకోబడతారు. ప్రతి వయోజన భారతీయ పౌరుడు నివసించే నియోజకవర్గంలో మాత్రమే ఓటు వేయడానికి హర్హుడు. ఐదేళ్లపాటు లేదా రాష్ట్రపతి, మంత్రిమండలి సలహా మేరకు ఈ బాడీ తన స్థానాలను కలిగి ఉంటుంది. అంటే ఈ ఐదేండ్ల కాలంలో పార్లమెంట్ సభ్యులు న్యూఢిల్లీలోని సంసద్ భవన్‌లోని లోక్‌సభ ఛాంబర్స్‌లో కొత్త చట్టాలను తీసుకురావడం, ప్రస్తుత చట్టాలలో మార్పులు, ఉపసంహరణ స్థిర సమావేశమై చేస్తారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి 543 మంది లోక్‌సభ సభ్యులు ఎన్నికవుతారు.

రాజ్యసభ:

రాజ్యసభ (ఎగువ సభ) ఎన్నికలు ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతినిధుల ఓటు వేశారు. రాజ్యసభను సాధారణంగా కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ అని పిలుస్తారు. భారత ఇది రెండవ సభ. అభ్యర్థులను పౌరులు కాకుండా శాసన సభల సభ్యులు ఎన్నుకుంటారు. కళ, సాహిత్యం, సైన్స్, సామాజిక సేవకులకు చేసిన కృషికి 12 మంది వరకు భారత రాష్ట్రపతి నామినేట్ చేస్తారు. రాజ్యసభ సభ్యులకు ఆరేళ్ల పదవీకాలం ఉంటుంది. ప్రతి రెండేళ్లకోసారి మూడింట ఒక వంతు మంది తిరిగి ఎన్నికవుతారు. బిల్లు చట్టంగా మారడానికి ముందు, రాజ్యసభ రెండవ స్థాయి సమీక్షా సంస్థగా పనిచేస్తుంది. భారత ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఎక్స్-అఫిషియో ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. దాని కార్యకలాపాలకు అధ్యక్షత వహిస్తారు. శాసన ప్రతిపాదనలు (కొత్త చట్టాలను రూపొందించడం, రద్దు చేయడం లేదా ఇప్పటికే ఉన్న చట్టాలకు అదనపు షరతులు జోడించడం) బిల్లు రూపంలో పార్లమెంటులో ప్రతిపాదనలు సభకు సమర్పించబడతాయి.

రాష్ట్ర అసెంబ్లీ:

రాష్ట్ర అసెంబ్లీ (విధాన సభ) ఎన్నికల ద్వారా రాష్ట్ర శాసనసభ సభ్యులను రాష్ట్ర ప్రజలు ఎన్నుకుంటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాను అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ఆయా స్థానాల్లో బరిలోకి దిగే అభ్యర్థుల నుంచి తమకు నచ్చిన నాయకులను ప్రజలు ఓటు వేసి ఎన్నుకుంటారు. ప్రతి వయోజన భారతీయ పౌరుడు నివసించే నియోజకవర్గంలో మాత్రమే ఓటు వేయడానికి అనుమతించబడతారు. రాష్ట్రాల శాసనసభలలో సీట్లు గెలుచుకున్న అభ్యర్థులను "మెంబర్స్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ"గా పిలుస్తారు. ఐదు సంవత్సరాలు లేదా గవర్నర్ సంబంధిత బాడీని రద్దు చేసే వరకు ఎమ్మెల్యేగా ఉంటారు. చట్టాల, ఆ రాష్ట్రంలోని పౌరులందరి అభివృద్ధిపై ప్రభావం చూపే కొత్త వాటిని రద్దు చేయడం లేదా ప్రస్తుత చట్టం వంటి అంశాలను చర్చించడానికి ప్రతి రాష్ట్రంలో సభ సమావేశమవుతుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజక'వర్గాల




సంఖ్య వేరువేరుగా ఉంటుంది. ఉదా: తెలంగాణలో 119 సీట్లు, ఆంధ్రప్రదేశ్‌లో 175 సీట్లు.

ఎన్నికల ప్రచారం:

ఎన్నికల ప్రచారం అనేది అభ్యర్థుల విధానాలు, ఆఫర్‌లు, ఓటర్లకు వాగ్దానాలు చేయించడం తెలియజేస్తుంది. అంటే వారు ఎన్నికైన తర్వాత చేసే పనులను గురించి ఎక్కువగా చెబుతూ ప్రజల ముందుకు వెళ్లి తమకు ఓటు వేయమని అడుగుతుంటారు. దీని ద్వారా ఓటర్లు ఎవరికి ఓటు వేయాలనుకుంటున్నారో ఏంచుకునే అవకాశ'ముంటుంది. ఎవరి విధానాలకు మద్దతు ఇస్తారో ఆ అభ్యర్థికి వారు తమ ఓట్లు వేసి గెలిపించుకుంటారు. అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, భారతదేశంలో పోలింగ్ తేదీ మధ్య, ఎన్నికల ప్రచారం రెండు వారాల పాటు కొనసాగుతుంది. అభ్యర్థులు తమ ఓటర్లను, రాజకీయ నేతలను సంప్రదిస్తారు. ఎన్నికల సమావేశాలు నిర్వహించి మాట్లాడతారు. రాజకీయ పార్టీలు ఈ సమయంలో తమ అనుచరులను సమీకరించుకుని ప్రచారం చేపడతాయి. సాధరణంగా రాజకీయ పార్టీల ఎన్నికలు జరగడానికి కొన్ని నెలల ముందే ప్రచారాన్ని ప్రారంభిస్తాయి. ఎన్నికల ప్రచార సమయంలో రాజకీయ పార్టీలు కొన్ని ప్రధాన అంశాలపై ప్రజల దృష్టిని కేంద్రీకరించడానికి ప్రయత్నించాయి. ఓటు వేయడానికి వీలుగా ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు.

భారతదేశంలో ప్రజాస్వామ్య ఎన్నికలు:

భారతదేశంలో ఎన్నికల వ్యవస్థ ఎలా ఉంది? లోక్ సభ మరియు అసెంబ్లీ ఎన్నికల పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి

స్వతంత్ర ఎన్నికల సంఘం:

భారత దేశంలో ఎన్నికలను స్వతంత్ర, శక్తివంతమైన ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తుంది. ఇది న్యాయవ్యవస్థకు సమానమైన స్వయంప్రతిపత్తిని కలిగి ఉంటుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ ని భారత రాష్ట్రపతి నియమిస్తారు. %జజుజ% రాష్ట్రపతికి లేదా ఒకసారి నియమించబడిన ప్రభుత్వానికి జవాబుదారీ కాదు.

ఎన్నికల సంఘం అధికారాలు ఇవే:

ఎన్నికల ప్రకటన నుండి ఫలితాల ప్రకటన వరకు ఎన్నికల ప్రవర్తన మరియు నియంత్రణకు సంబంధించిన అన్ని విషయాలను ఇది తీసుకుంటుంది.

ప్రవర్తనా నియమావళిని (ఎన్నిక'ల కోడ్) అమలు చేయడం, దానిని ఉల్లంఘించిన ఏదైనా అభ్యర్థి లేదా రాజకీయ పార్టీని శిక్షించడం ఈసీ బాధ్యత.

ఎన్నికల కాలమంతా కొన్ని ప్రమాణాలు పాటించాలని ప్రభుత్వాన్ని అధికార ఎన్నికల కమిషన్‌కు ఉంది.

ఈ ప్రమాణాలు ఎన్నికలలో విజయం సాధించడానికి లేదా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేయడానికి పరిపాలన అవకాశాలను అనుమతించడానికి ప్రభుత్వ అధికారాన్ని ఉపయోగించడం, దుర్వినియోగం చేయడాన్ని ఈసీ నిషేధిస్తుంది.

ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారులపై ప్రభుత్వం కాదు, ఎన్నికల సంఘం బాధ్యత వహిస్తుంది.

కొన్ని బూత్‌లలో లేదా మొత్తం నియోజక వర్గాల్లో పోలింగ్ అన్యాయంగా జరిగిన ఎన్నికల అధికారులు, వారు మళ్లీ నిర్వహించే అధికారం ఉంటుంది.

ఓటింగ్.. ప్రజా ఫిర్యాదులు

ఈసీ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తుంది. ఎన్నికల ప్రక్రియ నాణ్యతను అంచనా వేయడానికి మరొక ఎంపిక పద్ధతిని ఉపయోగించడం. ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా లేకపోతే ప్రజలు అందులో పాల్గొనడం కొనసాగించారు. ప్రజల ఎన్నికల భాగస్వామ్యాన్ని కొలవడానికి ఓటరు ఓటింగ్ అనేది ఒక సాధారణ మార్గం. వాస్తవానికి ఓటు వేసే అర్హత గల ఓటర్ల శాతాన్ని ఓటింగ్ శాతం అంటారు. భారతదేశంలో, గత 50 ఏళ్లలో ఓటింగ్ శాతం స్థిరంగా ఉంటూనే క్రమంగా పెరుగుతున్న పరిస్థితులు ఉన్నాయి.

# అధికారంలోకి వస్తే కులగణన



న్యూఢిల్లీ : తాము అధికారంలోకి వస్తే కుల గణనను నిర్వహించేందుకు తన పార్టీ సంకల్పాన్ని రాహుల్ గాంధీ కోరుతున్నారు. ఈ సరైన అడుగుతో ఆర్థిక మ్యాపింగ్‌తో పాటు రిజర్వేషన్‌పై 50 శాతం పరిమితిని తొలగిస్తున్నాము. కాంగ్రెస్ నినాదం "గణన" అని, ఎందుకంటే అది న్యాయం వైపు మొదటి అడుగు అని రాహుల్ చెప్పారు. "ఎవరు పేదవారు అని మనం ఎప్పుడైనా ఆలోచించామా? పేదలు ఎందుకు, వారు ఏ స్థితిలో ఉన్నారు? ఇవన్నీ లెక్కించాల్సిన అవసరం లేదా?" అని రాహుల్ ఎక్స్‌లో రాసుకొచ్చారు.బీహార్‌లో నిర్వహించిన కుల గణనలో 88 శాతం మంది పేదలు దళిత, గిరిజన, వెనుకబడిన, మైనారిటీ వర్గాల నుంచి వచ్చినట్టు తేలిందని గాంధీ చెప్పారు. "బీహార్ నుంచి వచ్చింది. దేశ వాస్తవ చిత్రణ చిన్న సంగ్రహావ లోకనం మాత్రమే. దేశంలోని పేద జనాభా ఏ స్థితిలో జీవిస్తున్నారనే దానిపై మనకు కూడా లేదు" అని ఆయన అన్నారు. అందుకే కుల గణన, ఏకనామిక్ మ్యాపింగ్ అనే రెండు చరిత్రాత్మక చర్యలు తీసుకోబోతున్నామని, వాటి ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తామని స్పష్టం చేశారు. "ఇది పేదల కోసం సరైన విధానాలు, ప్రణాళికలను రూపొందించడంలో సహాయ పడటమే కాకుండా విద్య, సంపాదన, మందుల పోరాటం నుంచి వారిని రక్షించడంలో, అభివృద్ధి ప్రధాన స్రవంతిలో వారిని కనెక్ట్ చేయడంలో కూడా సహాయం చేస్తుంది. కాబట్టి, మేల్కొండి.. మీ గళాన్ని పెంచండి.. కుల గణన మీ హక్కు. ఇది మిమ్మల్ని కష్టాల చీకటి నుంచి వెలుగు వైపు తీసుకెళ్తుంది" అని ఆయన అన్నారు. ప్రజలకు సంబంధించిన వివిధ అంశాలను ప్రభుత్వం అర్థం చేసుకోవటానికి సమగ్ర సామాజిక-ఆర్థిక గణన దోహదపడుతుందని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ అన్నారు.

# వైకాపాకు ఊహించని షాక్

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లో టికెట్లు దక్కని.. అసంతృప్త నేతలు, ఆశావహులు పార్టీలు మారే పనిలో నిమగ్నమయ్యారు. మరీ ముఖ్యంగా అధికార వైసీపీలో సిట్టింగులకు టికెట్లు రాకపోవడంతో అటు టీడీపీ.. ఇటు జనసేన కండువాలు కప్పేసుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో వైసీపీ సీనియర్ ఎమ్మెల్యే ఒకరు ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. ఈ రెండు పార్టీలను కాదని బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. గూడూరు వైసీపీ టికెట్ మేరుగ మురళీకి అధిష్టానం కేటాయించడంతో తీవ్ర అసంతృప్తికి లోనైన వరప్రసాద్ ఎమ్మెల్యేగా పోటీచేయాల్సిందేనని భావించారు. ఈ క్రమంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కలిసి పార్టీ కండువా కప్పుకోవాలని చూశారు కానీ.. ఎందుకో ఇది వర్కవుట్ కాలేదు. దీంతో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వరప్రసాద్ ప్రత్యక్షమయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తనకు గూడురు టికెట్ కేటాయిస్తే కాషాయ కండువా కప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే చెప్పినట్లు తెలియవచ్చింది. నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు, అనుచరులతో మాట్లాడిన త్వరలోనే బీజేపీలో చేరికపై ముహూర్తం చేసుకుంటారని తెలుస్తోంది.వరప్రసాద్ బీజేపీ కార్యాలయానికి వెళ్లి.. పురంధేశ్వరితో భేటీ అయ్యారు. ఇది ఒకింత ఊహించని ట్విస్ట్.. అంతకుమించి

# ఎపిలో రోడ్ల అభివృద్ధికి పెద్దపీట

విజయవాడ, భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్నదే ప్రధాని మోదీకల అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఏపీలో రూ.29,395 కోట్లతో నిర్మించిన 1134 కిలో మీటర్ల నేషనల్ హైవేలను వర్చువల్ ద్వారా ప్రధాని మోదీ సోమవారం నాడు ప్రారంభించారు. ఇందులో భాగంగా విజయవాడలో జరిగిన రాష్ట్ర పార్టీ చీఫ్ పురంధేశ్వరి, సత్యకుమార్, సీఎం రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ఏపీలో రోడ్లు వేయడం వలన ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహద పడుతుందన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక అభివృద్ధిలో 11 నుంచి 5వ స్థానానికి ఎదిగామన్నారు. అందరిని ప్రగతి పథంలో నడిపిస్తూ.. భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. రోడ్డు మార్గం, రైలు మార్గం, విమాన మార్గాలు అభివృద్ధి జరిగితే దేశం ఆభివృద్ధి జరుగుతుందన్నారు. 2014 ముందు రోజుకు 13 కిలోమీటర్ల మేర రోడ్లు వేసేవారని.. ఇప్పుడు రోడ్లు వేయడంలో వేగం పెరిగిందన్నారు. దేశ అభివృద్ధి అనేది నరేంద్ర మోదీతోనే సాధ్యమని పురందేశ్వరి స్పష్టం చేశారు.

# పక్క చూపులు...

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రధాన పార్టీలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. అసెంబ్లీ పోరులో అధిక సీట్లు సాధించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్లమెంట్ పార్లమెంట్‌లో విజయఢంకా మోగించాలని కృత నిశ్చయంతో ఉంది. ఈ ఎన్నికల్లో తాము గతంలో సాధించిన సీట్ల కంటే ఎక్కువ సాధించి సత్తా చాటుకునేందుకు బిఆర్‌ఎస్ ప్రణాళికలు రచిస్తుండగా తిరిగి అధికారంలోకి వస్తామనే ధీ మాతో ఉన్న బిజెపి అధిక సీట్లు సాధించేందుకు కసరత్తులు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల వలసలపై దృష్టి సారిస్తూ బలమైన నాయకులను తమ పార్టీలోకి ఆహ్వానించి సీట్లు ఇస్తుండగా, బిఆర్‌ఎస్ పార్టీ బిఎస్‌పితో పొత్తు పెట్టుకోవడంతో పాటు తెలంగాణ ఉద్యమ శక్తులను ఏకం చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

గెలుపు గుర్రాల కోసం పార్టీల వేట

రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో అభ్యర్థులపై రాజకీయ పార్టీలు దృష్టి పెట్టాయి. ప్రధాన పార్టీలు ఇప్పటికే కొన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, మిగిలిన స్థానాల్లో కచ్చితంగా గెలిచే అభ్యర్థుల కోసం పోటీ కొనసాగుతోంది. సీనియర్లు, కొత్త అభ్యర్థులు అనే తేడా లేకుండా పార్టీ టికెట్ ఇస్తే కచ్చితంగా గెలుస్తారనుకునే అభ్యర్థుల కోసం ఆయా పార్టీలు ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. ఇతర పార్టీలలో ఉన్న బలమైన నాయకులను గుర్తించి వారికి తమ పార్టీలోకి ఆహ్వానించి వెంటనే టికెట్లు కేటాయిస్తున్నారు.ఇటీవల బిజెపి 9 మంది అభ్యర్థులతో మొదటి జాబితా విడుదల చేయగా, అందులో అధికంగా వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నేతలకే ఎంపీ టికెట్లు కేటాయించారు. బీఆర్‌ఎస్ ఎంపీలు బీబీ పాటిల్, రాములు బీజేపీ పార్టీలో చేరిన వెంటనే బీబీ పాటిల్‌తో పాటు రాములు కుమారుడు భరత్‌కు బీజేపీ టికెట్లు ఇచ్చింది. అలాగే గతంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల టికెట్లు, బూర నర్సయ్య గౌడ్‌కు భువనగిరి టికెట్లు కేటాయించారు. తాజాగా ఆదివారం బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు మాజీ ఎంపిలు, ఇద్దరు మాజీ ఎంఎల్‌ఎలు బిజెపిలో చేరారు. మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎంపీ గోడం నాగేశ్ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అలాగే మాజీ ఎంఎల్‌ఎలు జలగం వెంకట్రావు, శానంపూడి సాయిదిరెడ్డిలు ఢిల్లీలో తరుణ్‌చుగ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ నలుగురికి కూడా టిక్కెట్లు ఇచ్చే అవకాశం ఉంది. అలాగే బిఆర్‌ఎస్ నాయకులు పట్నం మహేందర్ రెడ్డి, సునీతలతో పాటు బొంతు రామ్మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటు మరికొంత మంది త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రత్యర్థి పార్టీల్లోని నేతలను తమ పార్టీలో చేర్చుకునేందుకు కాంగ్రెస్, బిజెపి పోటాపోటీగా కీలకంగా ముందుకు సాగుతున్నాయి. ఎన్నికల సమయంలో పార్టీ మారినా కచ్చితంగా గెలుస్తారనే నమ్మకం ఉన్న నేతలకు ప్రధాన పార్టీల టికెట్లు కేటాయిస్తున్నాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీల్లో మరికొంత బలమైన నాయకులు చేరుతారనే ప్రచారం. ఈ నేపథ్యంలో గెలిచే అవకాశాలు ఉన్న నేతల చేరికల తర్వాతనే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలని ఆ పార్టీలు కోరుతున్నాయి.

పొత్తులపై బిఆర్‌ఎస్ దృష్టి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణ దృష్టిలో ఉంచుకుని బిఆర్‌ఎన్ పార్టీ అధినేత కెసిఆర్ అభ్యర్థులపై ఆచితూచి వ్యవహరిస్తున్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పునరావృతం కాకుండా బిఆర్‌ఎస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్‌పితో పోటీ ఇరు పార్టీల అధ్యక్షులు కలిసి ప్రకటించిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల్లో బిఎస్‌పితో పొత్తు పెట్టుకుని ఆ పార్టీకి రెండు సీట్లు కేటాయించే అవకాశం ఉంది. బిఎస్‌పి పార్టీతో పొత్తు వల్ల దళిత బహుజన వర్గాలు బిఆర్‌ఎస్‌కు దగ్గరయ్యే అవకాశాలు గులాబీ నేతలు కోరుకుంటున్నట్లు సమాచారం. ఈ పొత్తు వల్ల బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచే అవకాశాలు మెరుగవడంతో బిఆర్‌ఎస్ పార్టీ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. బిఆర్‌ఎస్ పార్టీ తరపున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇప్పటికే పలు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించగా, మిగిలిన స్థానాల్లో బలమైన నాయకులను ఎంపిక చేసేందుకు బిఆర్‌ఎస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. మారుతున్న రాజకీయ సమీకరణలపై అన్ని అంశాలు పార్టీ ముఖ్యనేతలతో చర్చించి అధినేత కెసిఆర్ అభ్యర్థులను ఖరారు చేయనున్నారు.

# దిశశ్చ నారాయణః

తిరుమల, దిక్కులకు మనం తూర్పు, పశ్చిమం అని ఇలా దిక్కులు పెట్టుకున్నాం. మనకు కనిపించిన వాటిలో సూర్యుడు ఎప్పటికీ ఉండువాడు కనక ఆ సూర్యుడు ఎక్కడ కనపడితే అది తూర్పు అని ఇలా దిక్కులు ఏర్పాటుచేసుకున్నాం. ఆ దిక్కులను బట్టి ప్రతి దిక్కులు ఆగ్నేయం, ఈశాన్యం అని ఇలా పెట్టుకున్నాం. మరి ఈ అనంతమైన విశ్వంలో సూర్యుడి కంటే పెద్ద నక్షత్రాలు ఎన్నో ఉన్నాయి. ఒక వేల మనం సౌరమండలాన్ని దాటి బయటికి వెళ్తే మనం దిక్కులు ఎట్లా చెప్పగలం ? దిక్కులనేవి ఒకేలా ఉండవు. అందుకే మన పూర్వులు చాలా అందంగా చెబుతారు. ఇప్పుడు మనం చూసే తిరుమలని ఉత్తర తిరుమల అని అంటారు. మరి దక్షిణ తిరుమల అని కూడా ఒకటి ఉంది. ఆండాళ్ తల్లి తను వెయ్యి గంగాలాల్లో పాయసం పెడతానని మొక్కుబడి చేసింది, ఆయన పేరు సుందరభాహు స్వామి. ఆ ఉందరభాహు స్వామి ఉండే ప్రదేశాన్ని దక్షిణ తిరుమల అని అంటారు. ఉత్తర దక్షిణాలు ఎవరిని బట్టి నిర్ణయం చేసారు అంటే, ఈ సూర్యుడిని బట్టి చేయలేదు. భగవంతుడిని బట్టి నిర్ణయం చేసారు. ఈ భూమిపై మొదటగా కనిపించిన భగవంతుడు 'శ్రీరంగ నాథుడు', ఆయనను బట్టి చెప్పారు. మొదట శ్రీరామ చంద్రుడి ఇలవేల్పు అతడు. తరువాత ఉభయ కావేరీ మధ్యన చేరి ఉన్నాడు. సూర్యుడికి కూడా కాంతినిచ్చేవాడు ఆ భగవంతుడే కదా. భగవద్గీతలో భగవంతుడు ఇదే చెప్పాడు.

## మిస్టీరియస్ గా రాజీనామా

న్యూఢిల్లీ,2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు, తాజా పరిణామాలతో.. ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరిని మోదీ నియమించనున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే అంశం.అరుణ్ గోయల్ అసలు ఎందుకు రాజీనామా చేశారు? అన్న ప్రశ్నకు ప్రస్తుతం స్పష్టమైన సమాధానం లేదు. కానీ.. పలు విషయాల్లో ఆయనతో విభేదాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజమెంతో తెలియదు. ఎన్నికల కమిషనర్‌గా గోయల్ నియామకం పై అప్పట్లో వివాదం చెలరేగింది. 2022 నవంబర్ 18న ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ (ఐఏఎస్) నుంచి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. 2022 డిసెంబర్ 31న ఆయన పదవీ విరమణ చేయవలసి ఉంది. పదవీ విరమణ సమయంలో గోయల్ భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా ఉన్నారు.కాగా.. స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన మరుసటి రోజే ఆయనను ఎన్నికల కమిషనర్‌గా నియమించారు. కేంద్రం. ఒప్పందం అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్ ) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నియమకాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లో.. కేంద్ర నిర్ణయం ఏకపక్షంగా ఉందని, భారత ఎన్నికల సంఘం సంస్థాగత సమగ్రత, స్వతంత్రతను ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఈసీగా నియామకానికి ముందే స్వచ్ఛంద పదవీ విరమణ పొందేందుకు గోయల్‌కు విశేషమైన దూరదృష్టి కనిపిస్తోందని ఏడీఆర్ వ్యంగ్యంగా విమర్శించింది.న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అనుమతిని సుప్రీంకోర్టు ధర్మాసనం 2023 ఆగస్టులో ఈ పిటిషన్‌ కొట్టివేసింది.ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామాపై ఇప్పుడు దేశంలో రాజకీయ దుమారం చెలరేగింది. బీజేపీపై విపక్షాలు, మరీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శల వర్షం కురిపిస్తోంది.వాస్త వానికి ఎన్నికల కమిషనర్ గోయెల్ లోక్ సభ ఎన్నికల సన్నాహాల్లో ఇటీవల చురుగ్గా కొనసాగుతోంది.. ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు అర్హ పలు రాష్ట్రాల పర్యటనలు. దేశంలో సార్వత్రిక ఎన్నికల కోలాహలం. షెడ్యూల్ విడుదలకు చాలా సమయం లేదు. గడువు సమీపిస్తోంది. ఈ నెల 13 లేదా 14 తేదీల్లో షెడ్యూల్ విడుదల కావడం ఖాయంగా మారింది. దీంతో పాటే- దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్ల అధికారులకు కూడా కేంద్ర ఎన్నికల కమిషన్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోంది. లోక్‌సభతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఏపీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఒడిశాలో బిజూ జనతాదళ్, అరుణాచల్ ప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ, సిక్కింలో సిక్కిం క్రాంతికారి మోర్చా- బీజేపీ సంకీర్ణ కూటమి అధికారంలో ఉన్నాయి. 2019 తరహాలోనే మొత్తం ఏడు దశల్లో పోలింగ్ అయ్యేలా కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు షెడ్యూల్‌ను రూపొందించినట్లు చెబుతున్నారు. ఏప్రిల్ రెండోవారంలో తొలి దశ పోలింగ్ ఉండొచ్చు. మే 18 లేదా 20వ తేదీ నాటికి పోలింగ్ ప్రక్రియ మొత్తం పూర్తవుతుంది. అదే నెల చివరి వారంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయంగా మారింది. ఈ పరిస్థితుల్లో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ కీలక సమయంలో అరుణ్ గోయెల్ రాజీనామా చేయడం అత్యంత మిస్టీరియస్‌గా మారింది.గోయెల్ 1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. 2022 నవంబర్ 18న ఆయన వీఆర్ఎస్ తీసుకున్నారు. పంజాబ్ కేడర్‌కు చెందిన మాజీ %ఞూ% అధికారి. అతను నవంబర్ 21, 2022న అధికారికంగా ఎన్నికల కమీషనర్ పాత్రను స్వీకరించాడు. అతని పదవీకాలం 2027లో ముగియనుంది. గోయెల్ గతంలో భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ వచ్చే ఏడాది పదవీ విరమణ చేయనుండగా, ఆయన స్థానంలో అరుణ్ గోయల్ నియమితులయ్యే అవకాశం ఉంటుంది, ఊహించని విధంగా అరుణ్ గోయెల్ రాజీనామా చేయడం హాట్ టాపిక్‌గా మారింది. గోయల్ రాజీనామా పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యుల బృందంలోని మరో కమిషనర్ అనుప్ పాండే.. గత నెలలో పదవీ విరమణ చేయగా ఆ స్థానం ఖాళీగా ఉంది. ఈ తాజా అరుణ్ గోయెల్ కూడా రాజీనామా చేయడంతో ఇక ఆ ప్యానెల్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈయన పదవీ కాలం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగియన... ఈయన అనంతరం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గా అరుణ్ గోయెల్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఈలోగా ఆయన రాజీనామా చేశారు. కాగా... ఈ నెల 14, 15 తేదీల్లో లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావొచ్చని కథనాలు చెబుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో గోయెల్ రాజీనామా చేయడం తీవ్ర ఆశ్చర్యానికి గురి చేస్తుందని తెలుస్తుంది!

## ఈసారికి పన్నెండేనట

హైదరాబాద్,ఏ మాటకు ఆ మాటే చెప్పుకోవాలి. మనసులో ఎలా ఉన్నా.. మాటల్లో మాత్రం అదిరే కాన్ఫిడెన్స్ తో మాట్లాడే విషయంలో గులాబీ బాస్ కేసీఆర్ లెక్కనే వేరుగా ఉంటుందని చెప్పాలి. గత లోక్ సభ ఎన్నికల్లో సారు.. కారు.. పదహారు అంటూ ఆయన పరివారం ప్రచార మోత ఒక రేంజ్ లో మోగించటం తెలిసిందే. నిజానికి ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో విజయాన్ని సాధించి మాంచి ఊపులో ఉన్న సారుకు తెలంగాణ ఓటర్లు షాకివ్వడం తెలిసిందే. కట్ చేస్తే.. ఈ మధ్యనే ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపాలై.. ఆ షాక్ నుంచి పూర్తిగా బయటకు రాని వేళల్లోకి వచ్చి పడుతున్న లోక్ సభ ఎన్నికల విషయంలో కేసీఆర్ నోటి నుంచి వస్తున్న కాన్ఫిడెన్సు మాటలు ఆసక్తికరంగా మారాయి. గత ఎన్నికల్లో మాదిరి బడాయి మాటలకు పోకుండా.. పదహారు జోలికి వెళ్లని ఆయన.. రిథం లేనప్పటికీ పన్నెండు స్థానాలకు పరిమితమయ్యారు. తెలంగాణలో మొత్తం 17 మంది ఎంపీ స్థానాలు ఉన్నాయి. అసెంబ్లీ తగిలిన ఓటమి షాక్ నేపథ్యంలో గతంలో మాదిరి సారు కారు పదహారు కాకుండా పన్నెండు సీట్లు ఖాయమంటూ కేసీఆర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎందుకింత ధీమా అంటే.. రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న తప్పులే అని అంటున్నారు. ఎన్నికల ఫలితాలతో బీఆర్ఎస్ మెరుగైన ఓట్లను.. ఓట్ల శాతాన్ని సొంతం చేసుకుంటుందన్న వాదనను కేసీఆర్ వినిపిస్తున్నారు. సారు మాటల్ని పక్కన పెడితే.. నిజంగానే అంత సీన్ ఉందా? అంటే లేదన్న పెదవి విరుపు మాట గులాబీ నేతల నుంచే రావటం. దీనికి కారణం లేకపోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా రేవంత్ ను శక్తివంతమైన నేతగా భావించడం.. ఆయన ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందన్న భావనను తరచూ వ్యక్తం చేయడం ఆ పార్టీకి నెగిటివ్ గా మారింది. ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్న రేవంత్ కు ఊపిరి పీల్చుకునే అవకాశం ఇవ్వకుండా అదే పనిగా విమర్శల దాడి చేస్తున్న వైనం వేలెత్తి చూపేలా చేస్తోంది. మరి ముఖ్యంగా మాజీ మంత్రి కేటీఆర్ నోటి నుంచి వస్తున్న మాటలు వాటికి నష్టం వాటిల్లేలా చేస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది. తాజాగా హైదరాబాద్ లోని తన ఇంట్లో జహీరాబాద్ ఎంపీ స్థానానికి చెందిన నేతలతో రివ్యూ చేసిన సందర్భంగా కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు అవుతున్నా.. పాలన ముందుకు సాగడం లేదు.. అవగాహన లేమితో రాష్ట్రానికి నష్టం వాటిల్లేలా వరుస తప్పులు చేస్తున్నారంటూ ఆయన గుర్తు చేశారు. అదే సమయంలో పార్టీ నుంచి బయటకు వెళుతున్న వారి గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు. తన నలభై ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఎత్తు పల్లాల్ని ఎదుర్కొన్న ఘటనలు ఉన్నాయని చెబుతున్న కేసీఆర్ ఒక పాయింట్

# గాలి మోటార్లకు ఫుల్ డిమాండ్



హైదరాబాద్,త్వరలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగనుంది. దీంతో దేశవ్యాప్తంగా ఎన్నికల హడావుడి మొదలైంది. ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను ఖరారు చేస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఇక రాజకీయ నేతల ప్రచారాలు మరింత ఊపందుకుంటున్న తరుణంలో ప్రైవేటు జెట్లు, హెలికాప్టర్లకు డిమాండ్ పెరుగుతోంది. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఏడాది వీటి డిమాండ్ 40 శాతం పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

మారుమూల ప్రాంతాలకు ఈజీగా చేరుకునేలా..

ఫిక్స్‌డ్-వింగ్ విమానాలతో పోలిస్తే హెలికాప్టర్లకు అధిక డిమాండ్ ఉండే అవకాశం ఉందని అనలిస్టులు అంటున్నారు. మారుమూల ప్రాంతాలకు సైతం సులభంగా చేరుకునే అవకాశం ఉండటం వల్లే హెలికాప్టర్లకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి "ప్రైవేట్ జెట్‌లకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం డిమాండ్‌కు సరిపడా చార్టర్డ్ విమానాలు, హెలికాప్టర్ల లేవు. చార్టర్డ్ విమానాలు, హెలికాప్టర్ల సరఫరా పరిమితంగా ఉంది" క్లబ్ వన్ ఎయిర్ సీఈఓ రంజన్ మెహ్రా తెలిపారు.

డిమాండ్ నేపథ్యం.. లీజుకు చాన్స్

ఎన్నికల నేపథ్యంలో అధిక డిమాండ్ కారణంగా కొంతమంది హెలికాప్టర్‌లను లీజుకు తీసుకునే అవకాశం ఉందని పరిశీలకులు చెబుతున్నారు. కాగా, ఛార్టర్డ్ విమానాలు, హెలికాప్టర్ సేవలకు చార్జీలను గంటల లెక్కన వసూలు చేయనున్నారు. విమాన చార్జీ గంటకు రూ. 4.5 లక్షల నుంచి రూ. 5.25లక్షల వరకు ఉంటుందని పరిశ్రమ నిపుణులు తెలిపారు. అదే హెలికాప్టర్ విషయానికి వస్తే గంటకు రూ. 1.50 లక్షల వరకు ఉంటుందని తెలుస్తోంది.

గతం కంటే 40 శాతం పెరిగిన డిమాండ్?

బిజినెస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్స్ అసోసియేషన్ (బీఏఓఏ) మేనేజింగ్ డైరెక్టర్ కెప్టెన్ ఆర్కే బాలీ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల సమయంలో ప్రైవేట్ చార్టర్డ్ విమానాలు, హెలికాప్టర్లకు గత ఎన్నికలతో పోలిస్తే 30 నుండి 40 శాతం డిమాండ్ పెరుగుతుందని అంచనా వేశారు. మరోవైపు 2023 డిసెంబరు నాటికి దేశంలో 112 నాన్-షెడ్యూల్డ్ ఆపరేటర్లు (ఎన్ఎస్ఓ) ఉన్నాయని సమాచారం. ఇక ఈ కంపెనీలు అవసరాన్ని బట్టి విమాన సర్వీసులు అందిస్తుంటాయి. ఈ సంస్థల దగ్గర దాదాపు 350 విమానాలు, 175 వరకు హెలికాప్టర్లు ఉన్నట్లు అంచనా. వీటిలో చాలా వరకు 10 కంటే తక్కువ సీటింగ్ సామర్థ్యం ఉన్నవేనని తెలుస్తోంది.

గంటకు 3.50 లక్షల చొప్పున చార్జి..

ఈ పరిశ్రమలో మధ్యవర్తులు కూడా ఉంటారని నిపుణులు అంటున్నారు. వారు ముందుగానే కొన్ని గంటల సేవలను బుక్ చేసుకొని తిరిగి వాటిని డిమాండ్‌ను బట్టి కస్టమర్లకు విక్రయిస్తారని సమాచారం. ఈసారి పెద్ద ఎత్తున డిమాండ్? ఉండడంతో హెలికాప్టర్లకు గరిష్ఠంగా గంటకు రూ.3.50 లక్షల వరకు చెల్లించడానికి కొన్ని పార్టీలు సిద్ధంగా ఉన్నాయని పరిశ్రమ వర్గాల సమాచారం. అలాగే 2019-20 ఆర్థిక సంవత్సరానికిగానూ ఎన్నికల సంఘానికి సమర్పించిన వార్షిక ఆడిట్ అకౌంట్లలో హెలికాప్టర్లు లేదా విమానాల సేవలకు దాదాపు రూ.250 కోట్ల వరకు చెల్లించినట్లు బీజేపీ తెలిపింది. అటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార ప్రయాణ వ్యయం కింద ఆ ఏడాది రూ. 126 కోట్లుగా లెక్క చూపింది.

ఈ ఎన్నిల ఖర్చు మరీ ఎక్కువే..

వెటరన్ ఎలక్షన్ ఎనలిస్ట్ భాస్కరరావు తెలిపిన వివరాల ప్రకారం.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఖర్చు దాదాపు రూ. 1.20 లక్షల కోట్లు ఉండొచ్చని అంచనా. "2024 లోక్‌సభ ఎన్నికల వ్యయం ఒక్కటే దాదాపు లక్షా ఇరవై వేల కోట్లు ఉంటుందని, భారత ఎన్నికల సంఘం దాదాపు 20 శాతం ఖర్చు చేస్తుందని అంచనా. (కొత్త ఈవీఎంలపై ఖర్చు చేర్చలేదు)" అని ఆయన చెప్పారు. ఇక మహమ్మారి కారణంగా చార్టర్డ్ విమానాల అద్దె ధర దాదాపు స్థిరంగానే ఉన్నట్లు పేర్కొన్నారు.

# కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

భద్రాద్రి కొత్తగూడెం,భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం ఎంతో సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భగవంతుడి సన్నిధిలో ఈ కార్యక్రమం ప్రారంభించడంఆనందంగా ఉందన్నారు. అన్నింటికి మించి కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న ఖమ్మం జిల్లా నుంచి కార్యక్రమం చేపట్టడం మరింతి ద్విగుణీకృతంగా ఉందన్నారు. సోమవారం భద్రాద్రిలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నాడు ఇందిరమ్మ పాలనలో ఉంటే నేడు ప్రజా పాలనలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల పథకం అని అన్నారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉండేలా పేద వాళ్ళ ఆత్మ గౌరవంతో బతికేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇంటి పట్టా ఆడబిడ్డ పేరు మీద ఇస్తామన్నారు. డబ్బా ఇళ్ళు వద్దు పండగ పూట బిడ్డ అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు అంటూ పేదల కలల మీద కేసీఆర్ రాజకీయ వ్యాపారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ మోసానికి కాలం చెల్లిందని తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెట్టారన్నారు. ఇలా పదేళ్లు ప్రజలను మోసం చేశారని అన్నారు. బడుగు వర్గాల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ ఇళ్లని.. పేదల కష్టాలు చూసి ఆనాడు ఇందిరాగాంధీ ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాచలం స్వామి వారి ఆశీర్వాదం తీసుకుని పథకం ప్రారంభించానని.. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఉంటాయని స్పష్టం చేశారు. అంతకు ముందు సీఎం రేవంత్ భద్రాచలం సీతారాముని ఆలయానికి వెళ్లారు. ఆలయ ఈవో, వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఉన్నారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ఈ పథకం లక్ష్యమని చెప్పారు. రూ.22,500 కోట్లతో 4,50,000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని.. పదేళ్లు చెప్పిన కథనే మళ్లీ మళ్లీ చెప్పి తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. అందుకే కేసీఆర్ పాలనను బొందపెట్టి ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఏ ఊరిలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో ఆ ఊర్లోనే ఆయన ఓట్లు అడగాలని.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లో తాము ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని డిమాండ్ చేశారు. 2022 నాటికి అందరికి ఇళ్లు అని చెప్పి మోడీ మోసం చేశారని అన్నారు. ఢిల్లీలో రైతులను బలి తీసుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. కేసీఆర్‌తో పాటు బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లకు కూడా ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. 'తెలంగాణలో ఎన్ని ఇళ్ళు ఇచ్చారో బీజేపీ నాయకులు చెప్పాలి. ఢిల్లీలో రైతులను తుపాకీ తూటాలకు బలి తీసుకుంది మోదీ సర్కార్. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ బీజేపీ నేతలని నిలదీయాలి. కేసీఆర్, మోదీనీ బహిరంగ సభలో బండకేసి ఉతుకుతాం' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.'ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ కు ఓ బలమైన బంధం ఉంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని అన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించాం. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 'ఇచ్చిన హామీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకూ పట్టాలు ఇస్తాం. భద్రాచలం అభివృద్ధికి మా వద్ద కార్యాచరణ ప్రణాళిక ఉందని భట్టి పేర్కొన్నారు. అటు, భద్రాద్రి రాముడిని కూడా కేసీఆర్ మోసం చేశారని.. ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని.. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తే.. తాము పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కమ్యూనిస్టుల మధ్య గతంలో వైరుధ్యాలున్నా నేడు కాంగ్రెస్ సీపీఐ కలసి పనిచేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదన్నారు. రామాలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల చెప్పారని.. రిటైనింగ్ వాల్ కోసం రూ.500 కోట్లు ఈరోజే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 92 రోజుల్లోనే గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. 24 కోట్ల మంది ఆడ బిడ్డలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంతో పేదల ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆడబిడ్డల కన్నీళ్ళు తుడవడానికి సోనియమ్మ ఆలోచనలతో రూ.500 కే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు. పేదల ఇళ్లకు కరెంట్ బిల్లులు భారం లేకుండా గృహ జ్యోతి పథకం తీసుకొచ్చామన్నారు. 4 లక్షల 50 వేల ఇళ్లు నిర్మాణం కోసం నేడు ఇందిరమ్మ పథకం ప్రారంభించామన్నారు. వేలాది మంది ఆడ బిడ్డల సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని తెలిపారు. మీడియా రంగంలో ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల, పొంగులేటి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ , శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యేలు కూనంనేని, తెల్లం వెంకట్రావ్, కోరం కనకయ్య, రాగమయి, జారే ఆదినారాయణ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# స్విమ్స్ ఆసుపత్రిలో 479 నర్స్ పోస్టుల భర్తీ

తిరుమల,తిరుమలలో సమావేశమైన టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. స్విమ్స్ ఆసుపత్రిలో 479 నర్స్ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. టీటీడీ విద్యాసంస్థల్లో ఎలాంటి సిపార్సు లేకుండా హాస్టల్ వసతి కల్పించేలా ఏర్పాట్లు చేయబోతోంది. నూతన హాస్టల్ భవన నిర్మాణాలకు పాలకమండలి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసే విషయంలో 2014 ఏడాదిని కట్ ఆఫ్ ఇయర్‌గా పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. దీనిపై ప్రభుత్వాన్ని కోరేందుకు తీర్మానం చేశారు. కోర్టు చిక్కులు లేకుండా ప్రక్రియను పూర్తి చేసేలా ఈ నిర్ణయం తీసుకున్నారు. రూ. 1.88 కోట్లతో పిపిసీ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించింది టీటీడీ పాలకమండలి. రూ. 1.50 కోట్లతో మిగిలిన ఔటర్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రూ.14 కోట్లతో ఉద్యోగస్థుల ససతి సముదాయాల అభివృద్ధికి ఆమోదించింది. తిరుపతి గోవింద రాజస్వామి ఆలయంలోని భాస్యకారుల సన్నిధిలోని మకర తోరణానికి, పార్థ సారథి స్వామి, కళ్యాణ వెంకటేశ్వర స్వామి బంగారు అభరణాల బంగారు పూత పూయాలని నిర్ణయించింది. టీటీడీ ఐటీ సేవ విభాగంలో టెక్ రీప్లేస్‌మెంట్ కోసం రూ. 12 కోట్లు నిధులు కేటాయించింది. ఐదేళ్ల పాటు నిర్వహణ కోసం ఈ నిధులు వినియోగించనున్నారు. ÷-రీవాణి ట్రస్ట్ ద్వారా టీటీడీ ఆధ్వర్యంలో ఉన్న ఆలయాల్లో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ఘాట్ రోడ్డులో మరణించిన ఏథిరాజ నరసింహ కుటుంబానికి రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేసియా

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట,శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు వేడుకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఆయనతోపాటు మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు పూజల్లో పాల్గొన్నారు. తొలిసారిగా సీఎం హోదాలో యాదగిరిగుట్టకు వచ్చిన రేవంత్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు పూజలో పాల్గొన్న రేవంత్ రెడ్డి సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల వేదాశీర్వచాలు తీసుకున్నారు. వారికి వేద పండితులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన తొలి రోజు వేడుకలో సీఎం రేవత్‌తోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ పూజల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి 11 రోజులపాటు జరుగనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి యాదగిరి గుట్టకు వస్తున్న వేళ భారీగా కాంగ్రెస్ శ్రేణులు అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాసేపు తోపులాట జరిగింది. కొందరు కాంగ్రెస్ నేతలను గుడి వద్దకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకోవడం చర్చనీయాంశమైంది. పోలీసుల తీరుకు నిరసనగా వారంతా ధర్నా చేపట్టారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారికి సర్దిచెప్పడంతో వారంతా శాంతించి ఆందోళన విరమించారు. ఇకపోతే యాదగిరిగుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి బ్రహ్మోత్సవాలు కావడంతో ఆ పార్టీ నాయకులు కూడా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలి రోజు స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తీవాచనం, అంకురారోపణం, విశ్వక్సేనారాధన, రక్షాబంధనంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ తో పాటు సీనియర్ మంత్రులు వేడుకల్లో పాల్గొని భద్రాచలం వెళ్లారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో కొండపైన దేవస్థానం అధికారులు ఆంక్షలు విధించారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు దర్శనాలను నిలిపివేసారు. కొండపైకి వచ్చే భక్తుల వాహనాలను అనుమతించలేదని స్పష్టం చేశారు. సీఎం, మంత్రుల పర్యటన తర్వాత యధావిధిగా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. 11 రోజులపాటు జరగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు 21న జరిగే శృంగార డోలోత్సవంతో ముగియనున్నాయి. ప్రధాన ఆలయ ఉద్ఘాతన తర్వాత రెండోసారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్తర మాడ వీధుల్లో స్వామివారి కళ్యాణం నిర్వహించనున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులపాటు స్వామి వారికి నిత్య మొక్కు కళ్యాణాలు, సుదర్శన నారసింహ హవన పూజలను నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు. కాగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు చెప్పారు.స్వామివారి బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. పదివేల మంది కూర్చునేలా ప్రత్యేక కళ్యాణ మండపాన్ని ఆలయ అధికారులు సిద్ధం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 17న స్వామివారి ఎదుర్కోలు, 18న తిరు కళ్యాణ మహోత్సవం, 19న స్వామి వారి దివ్య విమాన రథోత్సవం నిర్వహించనున్నారు. 13 నుంచి స్వామి వారి అలంకార సేవలు కొనసాగనున్నాయి. ఈనెల 15 నుంచి సంగీత సాహిత్య మహాసభలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులపాటు ఆర్జిత సేవలైన నిత్య, శాశ్వత మొక్కు కళ్యాణాలు, సుదర్శన నారసింహ హోమం, బ్రహ్మోత్సవం వంటి పూజలను తాత్కాలికంగా రద్దు చేశారు.

## కుదిపేస్తున్న టానిక్ స్కాం

హైదరాబాద్,ఒక్క లైసెన్స్‌తో 11 వైన్ షాపులు, బీఆర్ఎస్ నేతలే ఓనర్స్..! ప్రభుత్వం మనదే. ఏం చేసినా నడుస్తుందనే తీరులో కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరించిందనడానికి టానిక్ లిక్కర్ మాల్స్ మరో ఉదాహరణ. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల అండతో.. స్పెషల్ జీవోలు విడుదల చేసి మరీ..ఈ గ్రూప్ రూ.100 కోట్ల ట్యాక్స్ ఎగ్గొట్టినట్లు పేర్కొన్నారు. టానిక్ మద్యం తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.టానిక్ స్కాం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని కుదిపేస్తోంది. స్వయంగా ఎం.పి. సంతోష్ రావు పాత్ర ప్రత్యక్షంగా ఉందని ఎక్సైజ్ అధికారులు స్పష్టమైన ఆధారాలు సేకరించడంతో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కొనసాగుతున్న అవినీతి కుంభకోణంలో ఇది కూడా కీలకంగా మారింది.సి.ఎం. రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల వేళ టైం చూసి బీఆర్ఎస్ ను గట్టిగా ఇరుకున పెట్టడానికే ఆఘమేఘాల మీద దర్యాప్తు సంస్థలతో దూకుడు పెంచారు. ముఖ్యమంత్రే ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ముగ్గురు రాష్ట్ర కుటుంబ సభ్యులకు వాటాలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో సీఎంవో అధికారిగా పనిచేసిన భూపాల్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి, ఎక్సైజ్ ఉన్నతాధికారి రవీందర్ రావు కూతురు హారిక, మరో అడిషనల్ ఎస్పీ కూతురు ప్రియాంక రెడ్డి కి టానిక్ గ్రూప్‌లో వాటాలు ఉన్నాయి.సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం వివాదం కొనసాగుతుండగానే.. ఇప్పుడు దేశంలో మరో కొత్త లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉన్న టానిక్ ఎలైట్ వైన్ షాపులో జీఎస్టీ అధికారులు సోదాల్లో విస్తుపోయే విషయాలు బయటపడుతున్నాయి. ఏ మద్యం షాపునకు లేని వెసులుబాటు టానిక్‌కు ఉన్నట్టు సోదాల్లో అధికారులు పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో టానిక్‌కు ఏ4 ఎలైట్ కింద లైసెన్స్ జారీ చేయబడింది. అయితే.. ఈ లైసెన్స్ కింద.. ఏకంగా 11 మద్యం దుకాణాలు నడిపించారు.ప్రస్తుతం నగరంలో టానిక్‌కు 11 ఫ్రాంచైజ్‌లు ఉండగా.. క్యూ బై టానిక్ పేరుతో మద్యం విక్రయాలు జరుపుతున్నారు. తెలంగాణలో ఏ వైన్ షాప్‌కు లేని ప్రత్యేక అనుమతులు కేవలం టానిక్‌కు మద్యం దుకాణానికి మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ మేరకు ప్రత్యేక జీవోను కూడా గత ప్రభుత్వం విడుదల చేసింది. టానిక్ వైన్ షాప్‌కి రాష్ట్రంలో ఏ డిపో నుంచైనా మద్యం తీసుకునే వెసులుబాటుతో పాటు దేశంలో ఏ రాష్ట్రం నుంచైనా వివిధ మద్యం బ్రాండ్లను తెచ్చుకుని టానిక్‌లో విక్రయించుకునేలా అనుమతులు ఇచ్చారు. ఈ జీవో ప్రకారం ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. మొదటి మూడు సంవత్సరాలు లిక్కర్ అదనపు అమ్మకాలపై ఎలాంటి ప్రివిలేజ్ ఫీజ్ చెల్లిచకుండా వెసులుబాటు కల్పించారు. ఇది ఎక్సైజ్ పాలసీకి విరుద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు.విదేశీ మద్యం అమ్మకానికి 2016లో గత ప్రభుత్వం ప్రత్యేక జీవోతో అనుమతి ఇవ్వగా.. 2017లో అమ్మకాలు మొదలు పెట్టారు.అయితే.. ఏడేళ్లుగా టానిక్ వైన్ షాప్ నిర్వాహకులు వందల కోట్ల రూపాయల ట్యాక్స్ ఎగ్గొట్టినట్లు ప్రాథమికంగా తేలింది. ఇందులో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారితో పాటు ఓ ఐఎస్ అధికారి పాత్ర కూడా ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు. (ఇప్పుడు రేవంత్ ప్రభుత్వానికి అర్థం కాని విషయం వచ్చింది..........ఇన్నేళ్ల నుంచి వందల కోట్ల రూపాయల ట్యాక్స్ ఎగ్గొడుతున్నా

